**259** **II**

**Total No. of Questions – 32**
**Total No. of Printed Pages – 4**

**Regd. No.** | | | | | | | | | | |

## Part – III
## COMMERCE, Paper – II
## (Telugu Version)

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

### PART – I (Marks – 50)
### SECTION – A

$2 \times 10 = 20$

సూచన : ఏవైనా రెండు ప్రశ్నలకు 40 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము.

1. రవాణా అనగా నేమి ? రవాణా ప్రయోజనాలను తెలపండి.
2. స్టాక్ ఎక్స్ఛేంజ్‌ను నిర్వచించి, దాని విధులను వివరించండి.
3. వినియోగదారుని రక్షణ చట్టం 1986 ప్రకారం వినియోగదారుని హక్కులను, బాధ్యతలను వివరించండి.

### SECTION – B

$4 \times 5 = 20$

సూచన : ఏవైనా నాలుగు ప్రశ్నలకు 20 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము.

4. ఎంట్రిప్రిన్యూర్ యొక్క ఐదు విధులను వివరించండి.
5. ఆర్థికాభివృద్ధిలో ఎంట్రిప్రిన్యూర్‌షిప్ పాత్రను వివరించండి.
6. విదేశీ వర్తకం అనగా నేమి ? వివిధ రకాల విదేశీ వర్తకాలను తెలుపుము.
7. ప్రత్యేక ఆర్థికమండలి యొక్క ధ్యేయ్యాలను తెలుపుము.
8. ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ దశలను వ్రాయుము.
9. ప్రాథమిక మరియు ద్వితీయ మార్కెట్‌ల మధ్యగల తేడాలు ఏవి ?

### SECTION – C

$5 \times 2 = 10$

సూచన : ఏవైనా ఐదు ప్రశ్నలకు 5 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము.

10. ఏవైనా రెండు ఎంట్రప్రిన్యూర్ రకాలను తెలపండి.
11. ఎంట్రప్రిన్యూర్ ఒక లక్షణంను వివరించండి.

12. చిల్లర వర్తకుడు అనగా ఎవరు ?

13. ద్వంద్వ భీమా

14. రికరింగ్ డిపాజిట్

15. సెన్సెక్స్ (SENSEX)

16. మూలధన మార్కెట్

17. జిల్లా ఫోరం

**PART-II (Marks-50)**
**SECTION – D**

$1 \times 20 = 20$

సూచన : ఈ క్రింది ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

18. 3 : 2 నిష్పత్తిలో లాభ, నష్టాలను పంచుకొనే కుమార్ మరియు సురేష్‌లు భాగస్తులు. 31 మార్చి, 2015 నాడు వారి ఆస్తి, అప్పుల పట్టి ఈ విధంగా ఉంది.

ఆస్తి, అప్పుల పట్టీ

| అప్పులు | | మొత్తం ₹ | ఆస్తులు | మొత్తం ₹ |
|---|---|---|---|---|
| ఋణదాతల | | 28,000 | చేతిలో నగదు | 3,000 |
| మూలధనాలు : | | | బ్యాంకులో నగదు | 23,000 |
| కుమార్ | 70,000 | | ఋణగ్రస్తులు | 19,000 |
| సురేష్ | 70,000 | 1,40,000 | భవనాలు | 65,000 |
| | | | ఫర్నీచర్ | 15,000 |
| | | | యంత్రాలు | 13,000 |
| | | | సరుకు | 30,000 |
| | | 1,68,000 | | 1,68,000 |

పై తేదీన వారు దిగువ షరతులతో దీపక్‌ను 1/3 వంతు వాటాకు భాగస్తునిగా చేర్చుకొంటున్నారు.

(a) ఫర్నిచర్ మరియు సరుకును 10% తగ్గించాలి.

(b) భవనాల విలువ రూ. 20,000 ల మేరకు పెరుగుతుంది.

(c) 5% సంశయాత్మక బాకీల కొరకు ఏర్పాటు చేయాలి.

(d) దీపక్ రూ. 50,000 ల మూలధనం మరియు రూ. 30,000 లు గుడ్‌విల్‌ను తీసుకురావలెను.

అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేసి, నూతన సంస్థ ఆస్తి – అప్పుల పట్టి చూపండి.

## SECTION – E

$1 \times 10 = 10$

సూచన : ఏదైన ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయండి.

19. విజయవాడలోని విజయ రూ. 20,000 విలువ గల సరుకును బెంగుళూరు లోని భవానికి కన్‌సైన్‌మెంట్‌పై పంపినది. విజయ రవాణా నిమిత్తం రూ. 1,000, భీమా నిమిత్తం రూ. 500 లను చెల్లించినది. భవాని బయనా నిమిత్తం రూ. 5,000 లను చెల్లించినది. 2 నెలల తర్వాత భవాని అకౌంట్ సేల్స్‌ను ఈ దిగువ వివరములతో పంపినది.

సగం సరుకు అమ్మకపు విలువ – రూ. 24,000, అమ్మకపు ఖర్చులు – రూ. 1,200, కమీషన్ సేల్స్ మీద – రూ. 10%

విజయ పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

20. అమరావతి టౌన్‌క్లబ్ క్రింది వసూళ్ళు – చెల్లింపుల ఖాతా మీకు అందిస్తున్నది 31-03-2013 నాటి ఆదాయ వ్యయాల ఖాతాను తయారు చేయండి.

Dr. వసూళ్ళు – చెల్లింపుల ఖాతా Cr.

| వసూళ్ళు | మొత్తం (రూ.) | చెల్లింపులు | మొత్తం (రూ.) |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ (01-04-12) | 5,750 | By జీతాలు | 4,000 |
| To చందాలు | 3,250 | By అద్దె | 750 |
| To వడ్డీ | 250 | By స్టేషనరీ | 250 |
| To పాత ఫర్నీచర్ అమ్మకం | 400 | By ప్రభుత్వ బాండ్లు | 3,000 |
| To ప్రవేశ రుసుం | 2,000 | By తేల్చిన నిల్వ (31-3-2013) | 3,650 |
| | **11,650** | | **11,650** |

అదనపు సమాచారం :

(a) వచ్చిన చెందాలలో రూ. 250 గత సంవత్సరంకు చెందినవి

(b) అద్దెలో గత సంవత్సరంనకు చెందినది రూ. 150

(c) అమ్మిన ఫర్నిచర్ విలువ రూ. 500

(d) ప్రవేశరుసుంను మూలధనికరింపుము.

## SECTION – F

$2 \times 5 = 10$

సూచన : ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

21. శిరీష ట్రేడర్స్ వారు జనవరి 1, 2011 తేదీన ఒక పాత యంత్రాన్ని రూ. 72,000 లకు కొనుగోలు చేసి వెంటనే రూ. 8,000 మరమ్మత్తుల కోసం ఖర్చు చేసి ఆ యంత్రాన్ని స్థాపించారు. సరళారేఖా పద్ధతి ప్రకారం సంవత్సరానికి 10% తరుగుదలను ఏర్పాటు చేస్తున్నారు. జూన్ 30, 2013 తేదీన ఆ యంత్రాన్ని రూ. 50,000 లకు అమ్మడం జరిగింది. ప్రతి సంవత్సరం సంస్థ పుస్తకాలను డిసెంబర్ 31 లో ముగిస్తారని భావిస్తూ యంత్రం ఖాతాను తయారు చేయండి.

22. జూన్ 1, 2013 తేదీన సత్యం రూ. 9,000 విలువ గల సరుకులను శివంకు అమ్మి, ఆ మొత్తానికి 2 నెలల బిల్లును రాసెను. శివం ఆ బిల్లును అంగీకరించి సత్యంకు తిరిగి పంపెను. జూలై 1, 2013 తేదీన సత్యం ఆ బిల్లును తన ఋణదాత అయిన సుందరంకు తన బాకీ పరిష్కార నిమిత్తం ఎండార్స్ చేసెను. గడువు తేదీన బిల్లు ఆదరణ పొందినది. సత్యం పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు రాయండి.

23. వాటా మూలధన వర్గీకరణను వివరించండి.

24. మిస్టర్ X తన పుస్తకాలను ఒంటిపద్దు విధానంలో రాస్తున్నాడు. అతడు అందించిన వివరాల ప్రకారం లాభాన్ని లెక్కించండి.

    31-03-2014 నాటి మూలధనం రూ. 80,000, 01-04-2013 నాటి మూలధనం రూ. 70,000

    2013-2014 సంవత్సరానికి ప్రవేశపెట్టిన అదనపు మూలధనం రూ. 4,000.

    సంవత్సరంలో సొంత వాడకాలు రూ. 3,000

## SECTION – G

$5 \times 2 = 10$

సూచన : ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

25. అనుగ్రహ దినాలు
26. తరుగుదలకు గల ఏవైనా రెండు కారణాలు వ్రాయండి.
27. డెల్ క్రెడరీ కమీషను
28. వారసత్వాలు
29. X, Y లు 1 : 2 నిష్పత్తిలో లాభ, నష్టాలను పంచుకొనే భాగస్తులు. వారు 'Z' ను భాగస్తునిగా భవిష్యత్తు లాభాలలో 1/4 వంతు వాటా ఇచ్చుటకు నిర్ణయించారు. నూతన లాభ, నష్టాల నిష్పత్తిని లెక్కించండి.
30. ఈక్విటీ వాటాలు అనగా నేమి ?
31. రెడీ-టు-యూస్
32. ఒంటి పద్దు అకౌంటింగ్ అంటే ఏమిటి ?